క్లుప్తంగా

సన్మానం



సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఇల్లందకుంట: ఇల్లందకుంట నుంచి ఎల్ఎండీ తిమ్మాపూర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ రవీందర్‌రెడ్డిని బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది శివకుమార్, మారపెల్లి ప్రశాంత్, గొడుగు మానస, సుమన్, తోడేటి మధు, సాయికుమార్, రమేశ్, కిరణ్, బాబర్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



బి.పాహెల్

హుజూరాబాద్: పట్టణంలోని బాలికల హైస్కూల్ విద్యార్థిని బి.పాహెల్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైందని పీడీ సారయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడంతో ఎంపీడీవో సునీత, హెచ్ఎం తిరుమల, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ భాస్కర్

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను తహసీల్దార్ భాస్కర్ పరిశీలించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులతోపాటు రెవెన్యూ ఉద్యోగులు సర్వే చేస్తున్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సెలవు దినం అయినప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే చేశారు. గ్రామంలో 1203 మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా 394 మంది సర్వే పూర్తయిందని తహసీల్దార్ తెలిపారు.

నారుమడి ధ్వంసం



ధ్వంసమైన నారుమడి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రామంలో నారుమడిని పందులు ధ్వంసం చేయడంతో రైతు బోరున విలపించాడు. బుర్ర సత్యనారాయణ వ్యవసాయపొలంలో నారుమడి సిద్ధం చేయగా ఇటీవల పందులు తొక్కడంతో ప్రతిరోజు కాపలా ఉన్నాడు. బుధవారం మధ్యాహ్నం శుభకార్యానికి వెళ్లి సాయంత్రం పొలం వద్దకు వెళ్లి చూడగా నారుమడి ధ్వంసమైంది. పందులను పెంపకందారులు పంటపొలాల వైపు వదిలిపెట్టడంతో చేలు ధ్వంసమవుతున్నాయని, నాటు వేసేందుకు నారుమడి సరిపోదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామపంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

'మర్రి చెట్టుకింద మనోళ్లు' సినిమాలో మొలంగూర్ వాసి



సినిమా ప్రారంభోత్సవంలో పూదరి ప్రసాద్

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన యూట్యూబ్ కమెడియన్ పూదరి ప్రసాద్‌కు 'మర్రిచెట్టుకింద మనోళ్లు' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. శ్రీనరసింహా చిత్రాలయ బ్యానర్‌పై నిర్మిస్తున్న సినిమాలో హాస్యనటుడి పాత్రలో నటించనున్నాడు. హాస్య నటుడు బాబుమోహన్ చిత్రాన్ని ప్రారంభోత్సవం చేశారని ప్రసాద్ తెలిపారు. ముద్దం నరేశ్‌వర్మ దర్శకత్వంలో నిర్మితమవుతున్న సినిమాలో నటించే అవకాశం లభించడంతో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొంరయ్య అభినందనలు తెలియజేశారు.

సామాజిక తనిఖీ గ్రామసభలు

కరీంనగర్‌రూరల్: బొమ్మకల్, మొగ్దుంపూర్, జూబ్లీనగర్, నగునూరు, చామనపల్లి గ్రామాల్లో బుధవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలు నిర్వహించారు. ఎనులు, కూలీలకు కల్పించిన పనిదినాలు, పనుల ప్రగతి వివరాల నివేదిక చదివి వినిపించారు. ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, ఏవో సత్యం, ఏపీవో శోభారాణి, టీఏ పద్మ, కార్యదర్శులు హిదైతుల్లా, శ్రావణి, లచ్చయ్య, మహేందర్, మాజీ సర్పంచ్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పండుగను పురస్కరించుకొని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయగా పాస్టర్లు దైవ సందేశం వినిపించారు. చిగురుమామిడి ఫెయిత్ లైఫ్ చర్చ్‌పాస్టర్ ప్రభుదాస్ ప్రత్యేక ప్రార్థనలు, ఏసుక్రీస్తు బోధనలు వివరించారు. ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని కోరారు.గన్నేరువరం మండలం గునుకులకొండపూర్ చర్చిలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి క్రిస్టియన్లతోపాటు వేడుకల్లో పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ హాజరయ్యారు. ఏసు మార్గం అందరికీ ఆదర్శమన్నారు. అలాగే రంగాపూర్ కల్వరి చర్చిలో పాస్టర్ డాక్టర్ నెల్సన్ కేక్ కట్‌చేశారు. జమ్మికుంట పట్టణం పదోవార్డు హనుమండ్లపల్లిలోని బెరాక బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ తాళ్లపల్లి జాషువా, ఎనిమి దో వార్డులోని మారుతినగర్‌లో పాస్టర్ రామచందర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించా రు. కౌన్సిలర్ పొనగంటి విజయలక్ష్మిమల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్ శ్రీలత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రైస్తవులకు పొనగంటి సంపత్ దుస్తులు పంపిణీతోపాటు భోజన వసతి కల్పించారు. పట్టణంలోని పలు చర్చిల్లో జరిగిన వేడుకల్లో వొడితెల ప్రణవ్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



శంకరపట్నం: ముత్తారం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్



హుజూరాబాద్ సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న వొడితల ప్రణవ్, పాస్టర్లు తదితరులు



జమ్మికుంట: బెరాక బాప్టిస్ట్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న కౌన్సిలర్, పాస్టర్లు



హుజూరాబాద్: రంగాపూర్ కల్వరి చర్చిలో కేక్ కట్ చేస్తున్న పాస్టర్ డా. నెల్సన్



శంకరపట్నం: ముత్తారం చర్చిలో క్రిస్మస్ వేడుకలు



మానకొండూర్: కొండపల్కలలో...



రామడుగు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



గన్నేరువరం: గునుకులకొండాపూర్‌లో క్రిస్మస్ వేడుకల్లో శ్రీనాథ్‌రెడ్డి, నాయకులు



చిగురుమామిడి చర్చిలో ప్రార్థనలు, గీతాలు ఆలపిస్తున్న పాస్టర్ ప్రభుదాస్



వైభవంగా అయ్యప్పస్వామి రథోత్సవం



నృత్యాలు చేస్తున్న కేరళ కళాకారుల బృందం

ఆధ్యాత్మికం

ఘనంగా అయ్యప్పస్వామి రథోత్సవం

జమ్మికుంట: పట్టణంలో అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవంలో భాగంగా ఆరట్టు, రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని సుందరంగా అలంకరించి రథంపై ఊరేగించారు. అయ్యప్ప నామస్మరణతో పురవీధులు మారుమోగాయి. అయ్యప్పస్వామి దేవాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గాంధీ చౌక్ మీదుగా రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. కేరళ కళాకారులు, ప్రత్యేక వాయిద్యకారులతోపాటు అయ్యప్పస్వాములు, మహిళల కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి. అయ్యప్పస్వామికి మహిళ భక్తులు మంగళహారతులతో పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు విజేందర్, గురుస్వాములు వీర్రాజు, రాజేంద్రప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, మనోహర్, అశోక్, సదాశివచారి, శ్రీధర్, రమేశ్, శ్రీనివాస్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అన్నదాన ట్రస్టుకు పలువురు భక్తులు బుధవారం విరాళం ప్రకటించారు. పట్టణానికి చెందిన బ్రాహ్మణపల్లి లతనాగరాజు దంపతులు రూ. 25,116, యె న్నం సుజాతమధుకర్ దంపతులు రూ.18,116, ఆలువాల లావణ్య శ్రీనివాస్ దంపతులు రూ.18,116 అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు బొడిగె వెంకటేశ్ గౌడ్, చేపూరి సత్యనారాయణ, మునిగాల సుధాకర్‌గౌడ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, గుర్రం హన్మంతరెడ్డి, నలుమాచు రామకృష్ణ, పొరండ్ల భాస్కర్, ఎలిగేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ పునఃప్రతిష్ఠాపన

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీ భక్తాంజనేయస్వామిసహిత శివపంచాయతన దేవతా విగ్రహ పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీహరిమౌనస్వామి ఆధ్వర్యంలో బుధవారం మూల మంత్ర హవనం, రుద్ర, పంచసూక్తహవనం, ప్రసదన్యాసం, హోమం తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాలను వేదపండితులు దుర్శేటి రవికిరణాచార్యులు, నూనె మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను జరిపారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మండలంలోని వెలిచాల గ్రామంలోని శ్రీసోమేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో నిర్మిస్తున్న శ్రీకనకదుర్గాదేవి ఆలయ పనులకు బుధవారం వేదపండితులు భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక హోమంతో పాటు పూజా కార్యక్రమాలు చేపట్టారు. రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం చైర్మన్ ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్ సరోజన భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాతలు

28న రాచపల్లిలో చండీయాగం

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లి గ్రామం హరిహరదేవాలయంలో 28న లోకకల్యాణార్థం బ్రహ్మశ్రీ సువర్ణశ్రీధర్‌శర్మ ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించనున్నామని గ్రామస్తులతోపాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



రామడుగు: హోమం నిర్వహిస్తున్న వేదపండితులు



రామడుగు: భూమిపూజ చేస్తున్న పండితులు



చిగురుమామిడి: మండల కేంద్రంలోని 8, 9 వార్డుల్లో నెల రోజులుగా తాగునీరు అందక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 30 ఏళ్ల క్రితం వేసిన పైపులైన్ కాలక్రమేణ ధ్వంసం కావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతోందని, మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా కూడా తాగునీరు సరఫరా కావడంలేదని, నిత్యావసరాలకు సరిపడా నీరు రావడం లేదని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. చిగురుమామిడి పంచాయతీ కార్యదర్శి రమేశ్‌ను వివరణ కోరగా పాతపైపులైన్ పూర్తిగా డ్యామేజ్ అయింది, ఏఈ ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ ద్వారా కొత్తపైపులైన్ వేసేందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మధుసూదన్, ఎంపీడీవో, చిగురుమామిడి, సెల్ నంబర్: 9912411655

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

ఫంక్షన్‌హాల్‌తో ఇబ్బందులు తీరినట్టే



చిగురుమామిడిలో ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి: ఫంక్షన్‌హాల్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఆ ఇబ్బందులు ఉండవని అందుబాటులోని ఫంక్షన్‌హాల్‌తో శుభకార్యాలు చేసుకోవచ్చని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడిలో యూసుఫ్‌గూడ మాజీ కార్పొరేటర్ గుర్రం మురళిగౌడ్ నిర్మించిన మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌ను మంత్రి బుధవారం ప్రారంభించారు. హుస్నాబాద్, తిమ్మాపూర్‌లోని ఫంక్షన్‌హాళ్లలో మండలంలోని ప్రజలు శుభకార్యాలు చేసుకునేవారని, అధిక ఖర్చుతో అవస్థలు పడేవారని, మురళిగౌడ్ మండల కేంద్రంలో ఫంక్షన్‌హాల్ నిర్మించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు గీకురు రవీందర్, వీరమల్ల శేఖర్, మాజీ సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మణ్, శ్రీమూర్తి రమేష్, డీసీసీ ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి, సింగిల్‌విండో డైరెక్టర్ చిటుమల్ల శ్రీనివాస్, బోయిని వేణుగోపాల్, గూడెం లక్ష్మి, ఎనగందుల లక్ష్మణ్, సంపత్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆదివాసి ఎరుకల తెగ ఉద్యోగుల సంఘం వార్షికోత్సవం

కరీంనగర్: ఆదివాసీ ఎరుకల తెగ(కుర్రు) ఉద్యోగుల సంఘం 7వ వార్షిక వేడుకలను ఉమ్మడి జిల్లా సంఘం ప్రతినిధులు, సభ్యులు బుధవారం కిసాన్‌నగర్ ఎస్టీ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. లచ్చయ్య, పోచయ్య, బుచ్చయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పద్మ, మల్లేశం, రాజయ్య పాల్గొన్నారు.



గుంతల రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నాయకులు

మరమ్మతు పనులు చేపట్టాలి

చొప్పదండి: మండల కేంద్రం నుంచి కరీంనగర్ వెళ్లే రోడ్డు గుంతలమయంకావడంతో మరమ్మతు పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రం నుంచి కొలిమికుంట, రుక్మాపూర్ వెళ్లే రోడ్డును కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులకు ఫోన్‌లో సూచించారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఏఎంసీ చైర్మన్ మహేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, మునిగాల చందు, ముద్దం తిరుపతిగౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పురం రాజేశం, గుర్రం రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్‌పేయ్‌కి నివాళి



హుజూరాబాద్‌లో వాజపేయ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ జయంతి నిర్వహించారు. బీజేపీ నాయకులు వాజ్‌పేయ్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశాభివృద్ధిలో వాజ్‌పేయ్ పాత్రను స్మరించుకున్నారు. వాజ్‌పేయి జీవితాన్ని నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిజమైన సుపరిపాలన ఎలా ఉంటుందో చూపించిన మహనీయుడని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ జాతీయ మొట్టమొదటి అధ్యక్షుడిగా వాజ్‌పేయ్ ఎన్నికై పార్టీ దేశమంతా విస్తరించడానికి అహర్నిశలు కృషి చేశారని పలువురు పేర్కొన్నారు.